# అంతరిక్ష రంగం వైపు యువతను ఆకర్షించలేమా !

## (23 ఆగష్టు "జాతీయ అంతరిక్ష దినోత్సవం" సందర్భంగా)

23 ఆగష్టు 2025 రోజున భారతదేశవ్యాప్తంగా 2వ "జాతీయ అంతరిక్ష దినోత్సవం" లేదా "నేషనల్ స్పేస్ డే" వేడుకలను ఘనంగా నిర్వహిణచుతుంటున్న శుభ సందర్భంగా భారతీయులు అందరూ, ముఖ్యంగా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు, యువతరం భావించాలి. 23 ఆగష్టు 2023 రోజున భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం అయిన రోజుగా భారత అంతరిక్ష చరిత్రలో లిఖించబడింది. ఆ రోజున విక్రమ్ ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా, సాఫ్ట్ ల్యాండింగ్ కావడం జరిగింది. అంతే కాకుండా ప్రపంచంలోనే తొలిసారి చంద్రుడి దక్షిణ ధృవ ప్రాంతంలో ల్యాండింగ్ కావడం ఒక విశేషంగా చెప్పబడింది. చంద్రమండల దక్షిణ ధ్రువం ప్రాంతంలో ల్యాండ్ అయిన ప్రదేశాన్ని "శివ శక్తి పాయింట్"గా కూడా నామకరణం చేయడం మనకు ఇంకా గుర్తు ఉంది. ఈ విధంగా విజయవంతంగా చంద్రమండలంపై ల్యాండ్ అయిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 23 ఆగష్టున దేశవ్యాప్తంగా "జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ముదావహం.

జాతీయ అంతరిక్ష దినోత్సవం-2025:

జాతీయ అంతరిక్ష దినోత్సవ వేదికగా మన ఇస్రో సాధించిన ఘనకార్యాలను నేటి యువతకు వివరించడం, భారత అంతరిక్ష టెక్నాలజీలో వస్తున్న పెను ఆఘధునిక మార్పులను ఎక్కువగా పెట్టడం, నేటి యువ తరాన్ని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్ష రంగంలో వస్తున్న టెక్నాలజీ మార్పులను ఆసక్తికరంగా ప్రయోగ పూర్వకంగా వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఉచితంగా ఉంటుంది. భారతీయ యువతను 'స్టెమ్' కోర్సుల వైపు ఆకర్షించడానికి "స్పేస్ ఆన్ వీల్స్", "స్పేస్ ట్యూటర్స్"లను వినియోగించడం, అంతరిక్ష ఆవిష్కరణ గూర్చి విడమర్చా తెలుపడం, జాతీయ అభివృద్ధితో పాటు సమైక్యతను సాధించడం, విద్యాలయాల్లో అంతరిక్ష అంశాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటివి నిర్వహించాలి.

జాతీయ అంతరిక్ష దినోత్సవం-2025 ఇతివృత్తం:

2025 జాతీయ అంతరిక్ష దినోత్సవ ఇతివృత్తంగా "ఆర్యభట్టా నుంచి గగన్‌యాన్ వరకు : పురాతన పరిజ్ఞానం నుంచి అనంత అవకాశాలు" అనబడే అంశాన్ని తీసుకొని వివరించడం కొనసాగుతున్నది.

సాంప్రదాయ ఖగోళ శాస్త్రంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు సాగడం ముఖ్యమని కూడా అవగాహన కల్పించడం జరుగుతోంది. అంతరిక్ష శాస్త్రం పట్ల యువత దృష్టిని ఆకర్షిస్తూ, వారిని అంతరిక్ష కోర్సుల వైపు మరల్చడం అనే ప్రధాన ఉద్దేశంతో పలు కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించడం నేటి అవసరంగా భావించాలి. ఇస్రో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ప్లానిటోరియం సందర్శనం, శాస్త్రజ్ఞులతో ప్రసంగాలు, అంతరిక్ష అంశాల్లో పోటీలు, శుభాంశ్ శుక్లా లాంటి వ్యోమగాములతో ప్రసంగాలు లాంటివని ఏర్పాటు చేయడం వల్ల మంచి ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని నమ్మాలి.

మన ప్రతిష్టాత్మక ఇస్రో విభాగం మన జాతి గౌరవవేతనం చిహ్నంగా ప్రస్తుతించాలి. భారత అంతరిక్ష పరిశోధనలతో మానవాళికి ఎనలేని ప్రయోజనాలు ఒనగూరుతాయని తెలుసుకోవాలి. కమ్యునికేషన్స్, వాతావరణ మార్పులు, విపత్తుల ముందస్తు అంచనాలు, టెలివిజన్ ప్రసారాలు, వ్యవసాయరంగ ప్రయోజనాలు, విపత్తు నివారణ చర్యలకు ఉపక్రమించడం, దేశ ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరగడం, స్మార్ట్‌ఫోన్,/ఆన్‌లైన్ లాంటి అనువర్తనాలను కలిగిస్తున్న ఇస్రో సేవలకు కృతజ్ఞతలు తెలియజేద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలకు సలాం కొడదాం.

-డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి : ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ, ఆగషు 22:బాధితుల ఫిర్యాదుల పట్ల జాప్యం చేయకుండా, తక్షణవే స్పందించి విచారణ చేపట్టాలని పోలీస్ సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేసన్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధి భౌగోళిక పరిసరాలు, కేసుల నమోదు, విచారణ పురోగతి, సిబ్బంది పనితీరు, రౌడీ షీటర్స్ వివరాలను సీఐ రాజశేఖర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాకప్, ఎస్‌హెచ్‌ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తులో అలసత్వం వహించవద్దని, సమగ్ర విచారణ చేపట్టి దోషులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు.

బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీలో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణవే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అలాగే రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. నేరాల నియంత్రణ, దొంగతనాల నివారణకు స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి, గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, ఎస్ఐలు గోపాల్‌రావు, సైదులు, వెంకట్‌నారాయణ, సతీశ్, ఏఎస్ఐలు వెంకటయ్య, అజ్మత్, శ్రీనయ్య, వెంకన్న, సిబ్బంది అంజనేయులు, షకీల్, శ్రీకాంత్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్‌లో సంభాషించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్

న్యూఢిల్లీ, ఆగష్టు 22:భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఈరోజు ఫోన్‌లో సంభాషించారు.

ఉక్రెయిన్, పశ్చిమాసియా ప్రాంతంలో వివాదాల శాంతియుత పరిష్కారం కోసం జరుగుతున్న ప్రయత్నాలపై వారిద్దరూ చర్చించారు.

ఐరోపా, అమెరికా - ఉక్రెయిన్ నాయకుల మధ్య ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన సమావేశాలపై తన అభిప్రాయాలను ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ భారత ప్రధానమంత్రితో పంచుకున్నారు. గాజా పరిస్థితిపైనా తన ధోరణిని తెలియజేశారు.

ఘర్షణలను శాంతియుతంగా పరిష్కరించుకోవడంతోపాటు వీలైనంత త్వరగా శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతిస్తుందని ప్రధానమంత్రి శ్రీ మోదీ పునరుద్ఘాటించారు.

వాణిజ్యం, రక్షణ, పౌర అణు సహకారం, సాంకేతికత, ఇంధన రంగాలు సహా ద్వైపాక్షిక సహకార ఎజెండాలో పురోగతిపైనా నాయకులిద్దరూ సమీక్షించారు. భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు 2026ను 'ఆవిష్కరణల సంవత్సరం' గా తగిన రీతిలో గుర్తించడంలో ఉమ్మడి నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు.

భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేసేందుకు కూడా ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ మద్దతు తెలిపారు.

అన్ని అంశాలపైనా సంప్రదింపులను కొనసాగించడంపై నాయకులిద్దరూ అంగీకారం తెలిపారు.

# 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఆగష్టు 22: తెలంగాణలో 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులను భర్తీ చేయనున్నారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించారు.

ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరగనుంది. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగుకానున్నాయి. స్పెషాలిటీ వైద్య సేవలు పల్లెలకు చేరువ కానున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం.. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంఈఓ పుల్లయ్య

ఖమ్మం, ఆగష్టు 22:విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని బోనకల్లు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంజె పి గురుకుల విద్యాలయంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, భోజనశాలను, కూరగాయలను, బియ్యాన్ని ఆయన పరిశీలించారు. గురుకుల విద్యాలయంలో పూర్తిస్థాయి సౌకర్యాలు లేవని దీనివల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఎంఈఓ స్పందిస్తూ.. విద్యాలయంలో కావాల్సిన వసతులు, వనరుల కల్పనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

# 18వ లోక్ సభ అయిదో సభ నిర్వహణకు మొత్తం 120 గంటలు కేటాయిస్తే 37 గంటలు మాత్రమే కొనసాగింది: లోక్ సభ స్పీకర్

న్యూఢిల్లీ, ఆగష్టు 22:సమావేశాల చివరి రోజు తన ముగింపు ప్రసంగంలో లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా సభలో నిరంతర, ఉద్దేశపూర్వక అంతరాయాలపై విచారం వ్యక్తం చేశారు. లోక్‌సభ, పార్లమెంటు ప్రాంగణంలో నినాదాలు చేయడం, ప్లకార్డులను ప్రదర్శించడం, ఉద్దేశపూర్వకంగా అంతరాయం కల్పించడం పార్లమెంటు కార్యకలాపాల గౌరవానికి భంగం కలిగిస్తాయని అన్నారు. ప్రజలు ప్రతినిధులపై ఎన్నో అంచనాలు పెట్టుకుంటారని.. ప్రజా సమస్యలు, ముఖ్యమైన చట్టాలపై అర్థవంతమైన చర్చల కోసం సభలో తమ సమయాన్ని ఉపయోగించుకోవాలని సభ్యులకు సూచించారు.

ఈ సమావేశాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సభ్యులకు సభలో మాట్లాడటానికి, ముఖ్యమైన చట్టాలు, ప్రజా ప్రయోజనాల అంశాలపై చర్చించడానికి తగినంత సమయం కల్పించినట్లు స్పీకర్ పేర్కొన్నారు. అయితే సభలో నిరంతర ప్రతిష్టంభన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. సభలో నినాదాలు చేయడం, అంతరాయాలు కలిగించడం వంటి చర్యలను నివారిస్తూ.. అర్థవంతమైన చర్చలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వర్షాకాల సమావేశాల్లో... సభ్యుల భాష, ప్రవర్తన పార్లమెంటు మర్యాదకు దీటుగా లేదని చెప్పారు. సభ లోపల, వెలుపల ఎంపీలు ఉపయోగించే భాష ఎప్పుడూ సంయమనంతో, గౌరవప్రదంగా ఉండాలని పేర్కొన్నారు. సభ్యుల పనితీరు, వారి ప్రవర్తన దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

సమావేశాల అజెండాలో 419 మౌఖిక ప్రశ్నలను జాబితాలో పేర్కొనగా, సభలో తీవ్ర అంతరాల కారణంగా కేవలం 55 ప్రశ్నలను మాత్రవే సమాధానానికి స్వీకరించగలిగామని శ్రీ బిర్లా తెలిపారు. తొలుత ఈ సమావేశాల్లో 120 గంటలు చర్చించాలని అన్ని పార్టీలు నిర్ణయించగా.. సభా నిర్వహణ సలహా కమిటీ కూడా దీనికి అంగీకరించింది. కానీ పదే పదే సభా కార్యక్రమాలను అడ్డుకోవడం, గందరగోళం, నిరంతర అంతరాయాల కారణంగా ఈ సమావేశాల్లో కేవలం 37 గంటలు మాత్రమే సభ పనిచేయగలదని తెలిపారు. ఈసారి పద్నాలుగు ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టగా.. పన్నెండు బిల్లులకు ఆమోదం లభించిందని స్పీకర్ చెప్పారు.

'ఆపరేషన్ సిందూర్'పై చర్చ జూలై 28, 2025న ప్రారంభమై జూలై 29, 2025న ప్రధానమంత్రి సమాధానంతో ముగిసిందని శ్రీ బిర్లా తెలిపారు. ఆగష్టు 18, 2025న, భారతదేశ అంతరిక్ష కార్యక్రమం సాధించిన విజయంపై ప్రత్యేక చర్చ జరిగిందని శ్రీ బిర్లా పేర్కొన్నారు.

# తప్పుదోవ పట్టించే ప్రకటన ఇచ్చినందుకు ర్యాపిడో సంస్థకు రూ.10 లక్షల జరిమానా

## విధించిన కేంద్ర వినియోగదారుల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ)

న్యూఢిల్లీ, ఆగష్టు 22:రూ.10 లక్షల జరిమానా చెల్లించాల్సిందిగా ఆన్‌లైన్ సవారీ వేదిక 'ర్యాపిడో' (రోపెన్ ట్రాన్స్‌పోర్టేషన్ సర్వీసెస్)ను కేంద్ర వినియోగదారుల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) ఆదేశించింది. వినియోగదారు హక్కులను పరిరక్షించడంలో భాగంగా సీసీపీఏ తీసుకున్న నిర్ణయమిది. తప్పుదారి పట్టించిన ప్రకటనను ఇవ్వడంతో పాటు న్యాయవిరుద్ధ వాణిజ్య పద్ధతిని అనుసరించినందుకు సీసీపీఏ ఈ చర్య తీసుకుంది.

"5 నిమిషాల్లో ఆటో సవారీ... లేదంటే రూ.50 అందుకోండి" అని అంటూ ప్రచారం చేశారు. ఏ వినియోగదారైనా ఈ ఆఫరుకు మొగ్గు చూపిన తరువాత, ఆటో రాని పక్షంలో వాగ్దానం ప్రకారం రూ.50 నష్ట పరిహారాన్ని పూర్తిగా చెల్లించాలని కూడా ర్యాపిడోను సీసీపీఏ అథారిటీ ఆదేశించింది.

"5 నిమిషాల్లో ఆటో సవారీ అందుబాటులోకి.. ఆటో రాలేదంటే రూ.50 అందుకోండి", "పక్కాగా ఆటో సేవ" ("గ్యారంటీడ్ ఆటో") అంటూ వినియోగదారులకు వాగ్దానం చేస్తూ ర్యాపిడో ఇచ్చిన వాస్తవ విరుద్ధమైన ప్రకటనలను సీసీపీఏ పరిశీలనకు స్వీకరించింది. లోతుగా పరీక్ష చేసిన తరువాత, ఈ ప్రకటనలు అసత్యమైనవీ, వినియోగదారులకు భ్రమ కల్పించేవీగానూ, న్యాయ విరుద్ధమైనవిగా కూడా ఉన్నాయని సీసీపీఏ నిర్ధారించింది. పెడదారి పట్టిస్తున్న ఈ రకమైన ప్రకటనలను తక్షణం నిలిపేయాల్సిందిగా ఆదేశించింది.

ర్యాపిడో ఇచ్చిన ప్రకటనల్లో 'షరతులు వర్తిస్తాయి' అనే గమనికను చాలా చిన్నగాను, కంటికి ఓ పట్టాన కనిపించని చిన్న అక్షరాల్లోనూ పొందుపరిచారని సీసీపీఏ దర్యాప్తులో తేలింది. వాగ్దానం చేసిన విధంగా రూ.50 కానుక వాస్తవిక కరెన్సీలో (రూపాయల్లో) కాకుండా "ర్యాపిడో కాయిన్ల" రూపంలో ఉందని, మళ్లీ అందులోనూ ఈ లాభాన్ని "రూ.50 వరకు"గా పేర్కొన్నారే గాని ఎల్లవేళలా కచ్చితంగా రూ.50 అని చెప్పలేదని నిర్ధారణ అయింది. ఈ కాయిన్లను ఒక్క ర్యాపిడో బైక్ సవారీల్లో మాత్రమే ఖర్చు పెట్టుకోవచ్చని, అదీ ఒక వారం రోజుల లోపు మాత్రమే చెల్లుబాటు అవుతాయని గమనించారు. ఈ విధమైన పరిమితులు ఆఫర్ విలువను తగ్గించేయడంతో పాటు వినియోగదారులు సబబు కాని అతి తక్కువ సమయం లోపు ర్యాపిడో సంస్థకే చెందిన మరో ఆటో సేవను ఉపయోగించుకోక తప్పని స్థితిని కలిగించాయి. ఈ లోటుపాట్లు భరోసాతో కూడిన సేవ లభిస్తుందన్న తప్పుడు అభిప్రాయాన్ని కలిగించడంతో పాటు వినియోగదారులకు ర్యాపిడోనే ఎంపిక చేసుకొనేలా వారిని తప్పుదారి పట్టించాయి.

దీనికి అదనంగా, "5 నిమిషాల్లో ఆటో సవారీ.. ఆటో రాలేదంటే రూ.50 అందుకోండి" అని ప్రకటన చెబుతుంటే, ఆ మేరకు పూచీని వ్యక్తిగత హోదాలో కెప్టెన్లు ఇస్తున్నారే తప్ప ర్యాపిడో స్వయంగా ఇవ్వని విషయం కూడా నియమ నిబంధనల్లో ఉంది. ఇలాంటి భిన్న వైఖరి కంపెనీకేం బాధ్యత లేదని చాటేందుకు ప్రయత్నించి, ప్రకటనలోని హామీ విషయంలో వినియోగదారులను తప్పుదారి పట్టించింది.

ప్రకటనల్లో గమనికలు (డిస్‌క్లెయిమర్స్) ప్రధాన వాగ్దానానికి పొసగని తరహాలో ఉండకూడదని, సమాచారాన్ని దాచిపెట్టేవిగాను, లేదా అపోహను కలిగింపచేసే వాగ్దానాన్ని సరి చేయడానికి అవకాశం ఉండాలని 'ప్రివెన్షన్ ఆఫ్ మిస్‌లీడింగ్ అడ్వర్టయిజ్‌మెంట్స్ అండ్ ఎండార్స్‌మెంట్స్-2022' మార్గదర్శక సూత్రాల్లో పేర్కొన్నారు. ర్యాపిడో వ్యవహారంలో.. 'గ్యారంటీడ్ ఆటో'తో పాటు '5 నిమిషాల్లో ఆటో సవారీ అందుబాటులోకి.. ఆటో రాలేదంటే రూ.50 అందుకోండి' అనే క్లెయిములు ఒకవేళ 5 నిమిషాల లోపల ఆటోను అందించకపోయినట్లయితే తప్పకుండా రూ.50 అందుతాయనే అభిప్రాయాన్ని వినియోగదారులకు కలిగించాయి. ఏమైనా, ఈ ప్రయోజనాన్ని 'రూ.50 వరకు' మాత్రవే అంటూ పరిమితం చేయడం.. అదీనూ కేవలం ర్యాపిడో కాయిన్ల రూపంలో, తక్కువ గడువులోనే ఉపయోగించుకొనేలా ఇస్తామనడం.. ఇవి అయితే ఏకంగా వదిలిపెట్టేసినవిగాను లేకపోతే సమాన ప్రాధాన్యంతో ప్రకటించనివిగాను ఉన్నాయి. సమాచారాన్ని దాచిపెట్టడంతో పాటు స్పష్టత లోపించడం ప్రకటనను మోసగించేదిగా, ప్రస్తావించిన మార్గదర్శక సూత్రాల స్ఫూర్తిని ప్రత్యక్షంగా ఉల్లంఘించిందిగా మార్చేసింది.

ర్యాపిడో సంస్థకు వ్యతిరేకంగా ఎన్‌సీహెచ్‌కు అందిన ఫిర్యాదులు గత రెండేళ్లకు పైగా అంతకంతకూ పెరుగుతూ వచ్చాయని సీసీపీఏ తెలిపింది. వీటిలో అనేక ఫిర్యాదులు సూచించిన సేవల్లో పలు లోపాలు, చెల్లించిన డబ్బు వాపసివ్వక పోవడం, ఎక్కువ రుసుం వసూలు చేయడం, వాగ్దానం చేసినట్లుగా సేవల్ని అందించ లేకపోవడంతో పాటు మాట ఇచ్చిన ప్రకారం "5 నిమిషాల్లో" ఆశించిన సేవలను సమకూర్చకపోవడానికి సంబంధించినవే. ఈ రకమైన ఫిర్యాదులు నిలకడగా పెరుగుతుండడం వినియోగదారుల్లో రకరకాలుగా అసంతృప్తి పేరుకుపోయిందని సూచిస్తోంది. దీంతో వారి ప్రయోజనాలను రక్షించడానికి సీసీపీఏ కఠిన చర్య తీసుకోవలసివచ్చింది. ర్యాపిడో దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఈ ఫిర్యాదుల్లో చాలావరకు ఫిర్యాదులు ఓ కొలిక్కి రానేలేదు.

ర్యాపిడో సంస్థ దేశవ్యాప్తంగా దాదాపు 120 నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తప్పుదారి పట్టిస్తున్న ప్రకటన అనేక ప్రాంతీయ భాషల్లో సుమారు ఏడాదిన్నర కాలంగా (దాదాపు 548 రోజుల పాటు) చెలామణీలో ఉంది. ఈ ప్రచారం చాలా కాలం నుంచి దేశం నలు మూలలకు పాకిపోయినందువల్ల, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడానికి రంగంలోకి దిగాల్సిన అవసరం ఎంతయినా ఉందని సీసీపీఏ భావించింది. వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019 లోని 10వ సెక్షన్లో పేర్కొన్న ప్రకారం ఏర్పాటు చేసిన సంస్థ సీసీపీఏ. ఈ చట్టంలో పొందుపరిచిన 10వ, 20వ సెక్షన్లతో పాటు 21వ సెక్షన్ కూడా వినియోగదారు హక్కులను పరిరక్షించడం, ప్రోత్సహించడం, వారికి ఉద్దేశించిన ప్రయోజనాలు వారికి లభించేలా చూడాలనే అధికారాలను సీసీపీఏకు కట్టబెడుతున్నాయి. తప్పుదోవ పట్టించేటట్లుండే ప్రకటనలను, అనుచిత వాణిజ్య పద్ధతులను అడ్డుకోవడానికి చర్యలు తీసుకోవాలని కూడా ఈ సెక్షన్లలో సూచించారు. వీటికి అనుగుణంగా, ఇలాంటి పద్ధతులను అనుసరించినందుకు ర్యాపిడోపై జరిమానాను విధించారు.

పెద్ద పెద్ద వాగ్దానాలు చేసే, లేదా షరతులున్నదీ లేనిదీ చెప్పకుండానే "మాదీ గ్యారంటీ" అనో, "పక్కా భరోసా" అనే మాటలతో కూడిన ప్రకటనల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వినియోగదారులకు సీసీపీఏ సూచించింది. పెడదోవ పట్టిస్తున్న ప్రకటనలు గాని, న్యాయవిరుద్ధ వాణిజ్య పద్ధతులను గాని వినియోగదారులు ఎదుర్కొన్న పక్షంలో, ఈ కింది అంశాలను వారు గమనించి ఆమేరకు నడుచుకోవచ్చు..

:

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు టీఎల్‌ఎంలు దోహదం : డీఈవో యాదయ్య

ఆదిలాబాద్, ఆగష్టు 22:విద్యార్థులకు నాణ్యమైన, సులభమైన విద్యను అందించేందుకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్యఅన్నారు. హాజీపూర్ మండలం నబ్బేపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీఎల్‌ఎం మేళాను తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్‌పాండే ప్రారంభించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు సులభమైన పద్ధతిలో , తక్కువ ఖర్చుతో , వివిధ పాఠశాలల ఆలోచన విధానాన్ని వేరే పాఠశాలలు పంచుకోవడానికి టీఎల్‌ఎం మేళాలు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన టీఎల్‌ఎంలకు బహుమతులు అందజేశారు.


ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోటు తిరుపతిరెడ్డి, జిల్లా సెక్టోరియల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి, విజయలక్ష్మి, నబ్బేపల్లి కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ముల్కల్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశం, దొనబండ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు , రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : వెంకటరామయ్య




మెదక్, ఆగష్టు 22: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సూచించారు. శుక్రవారం గడ్డపోతారంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యూలాండ్ పరిశ్రమ సౌజన్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో గల రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కమిషనర్ వెంకటరామయ్య మాట్లాడుతూ.. పరిశ్రమల యాజమాన్యాలు ప్రజలకు ఉపయోగపడే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, రోగులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామి

న్యూఢిల్లీ, ఆగష్టు 22:అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ప్రయాణించిన తొలి భారతీయ వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను 2025 ఆగస్టు 21న న్యూఢిల్లీలో రక్షణశాఖమంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ కలిశారు. శుభాంశు శుక్లా సాధించిన ఘనతకు కేంద్రమంత్రి అభినందనలు తెలుపుతూ.. మానవ సహిత అంతరిక్ష యాత్ర దిశగా భారత్ చేపట్టిన ప్రయాణంలో ఇదొక గొప్ప విజయమని పేర్కొన్నారు.

కక్ష్యలో నిర్వహించిన కీలక శాస్త్రీయ ప్రయోగాల ద్వారా శుక్లా చేసిన కృషిని గుర్తించి, భారత అంతరిక్ష పరిశోధన, అన్వేషణ సామర్థ్యాలను ముందుకు తీసుకువెళ్లడంలో ఆయన పాత్రను రాజ్ నాథ్ సింగ్ ప్రశంసించారు. శుభాంశు స్ఫూర్తిదాయకమైన ప్రయాణం యువతలో శాస్త్ర సాంకేతికత, అంతరిక్ష అన్వేషణ రంగాల్లో వృత్తిని ఎంచుకునే ఆసక్తిని పెంచుతుందని నమ్ముతున్నట్లు తెలిపారు.

భేటీ అనంతరం ఎక్స్ లో చేసిన పోస్టులో.. శుభాంశు శుక్లాతో జరిగిన సమావేశంలో ఆయన స్ఫూర్తిదాయకమైన అంతరిక్ష ప్రయాణం, కక్ష్యలో నిర్వహించిన ముఖ్యమైన ప్రయోగాలు, శాస్త్ర సాంకేతికతలో పురోగతి, భారత్ చేపట్టబోయే గగన్‌యాన్ మిషన్ గురించి చర్చించినట్లు తెలిపారు.

భారత అంతరిక్ష కార్యక్రమంలో ముఖ్యంగా ఇస్రోతో కలిసి అంతరిక్ష యాత్రికుల ఎంపిక, శిక్షణ, యాత్రకు మద్దతులో భారత వాయుసేన కీలక పాత్ర పోషిస్తోందని శ్రీ రాజనాథ్ సింగ్ తెలిపారు. మానవ సహిత అంతరిక్షయాన లక్ష్యాల సాధనకు వృత్తి నైపుణ్యాలు కీలకమని స్పష్టం చేశారు.

చంద్రుడు, అంగారక గ్రహ అన్వేషణలో ప్రపంచం గుర్తించే విజయాలను సాధించిన అనంతరం భారత్ ప్రస్తుతం మానవ సహిత అంతరిక్ష యానాల వైపు పయనిస్తూ, సొంత అంతరిక్ష కేంద్రం స్థాపన దిశగా అడుగులు వేస్తోంది. ఐఎస్ఎస్‌లో గ్రూప్ కెప్టెన్ శుక్లా విజయవంతమైన ప్రయాణం.. ఇస్రో, ఐఏఎఫ్, ఇతర జాతీయ భాగస్వాముల మధ్య గొప్ప సమన్వయాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది భారత్‌ను అంతరిక్షయాన దేశంగా నిలబెట్టడంలో సహకరిస్తుంది.

# మద్యం దుకాణాల్లో గౌడ కులస్తులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే : శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, ఆగష్టు 22: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీ ప్రకారం మద్యం దుకాణాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గౌడ సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గన్ పార్కు వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రసంగించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, కుల వృత్తులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది. హైదరాబాద్‌లో కల్లుపై కుట్ర చేసి కల్లును బంద్ చేయడం జరిగింది. గొల్ల కరుమలకు రూ. 3లక్షలు ఇస్తామని చెప్పి రూ. 3 లక్షలు ఇవ్వలేదు, ఒక్క గొర్రె ఇవ్వలేదు. ముదిరాజ్‌లకు చేపలు ఇవ్వలేదు. తెలంగాణలో 2 సంవత్సరాలలో తాటి, ఈత చెట్లపై నుండి ప్రమాదానికి గురై, 1145 మంది గీత కార్మికులు చనిపోయారు, తక్షణమే వారి కుటుంబాలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. హైదరాబాద్‌లో మూసివేసిన కల్లు దుకాణాలను వెంటనే తెరవాలి అని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి. వైన్ షాపులలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గౌడ కులస్తులకు 15 శాతం ఇస్తే, కాంగ్రెస్ పార్టీ 25 శాతం ఇస్తామని హామీ ఇచ్చింది. 25 శాతం హామీని ఇవ్వకుండా, 15 శాతం అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాము, వెంటనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సవరించి, గౌడ కులస్తులకు వైన్సలలో 25 శాతం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. గౌడ్‌లపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ్ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలి వెంకన్న గౌడ్, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, బీసీ సమైక్య అధ్యక్షులు ఎస్ . దుర్గయ్య గౌడ్, జీబీఎన్ చీకటి ప్రభాకర్ గౌడ్, దామోదర్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి : ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



మెదక్, ఆగష్టు 22:భవిష్యత్తు తరాల కోసం మొక్కలు నాటాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించగా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లా పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్‌లలో 18000 మొక్కలు నాటాలని ఆదేశించారు.

అదేవిధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ తెలిపారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2028 వరకు బలవర్ధకమైన బియ్యం పథకం పొడిగింపు.. ప్రభుత్వ సాయం రూ. 17,082 కోట్లు

న్యూఢిల్లీ, ఆగష్టు 22:ఈ ప్రశ్నలో పేర్కొన్న విషయం పరిపాలనపరంగా.. వినియోగదారీ వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆహారం, ప్రజా పంపిణీ విభాగం, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ), విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని పాఠశాల విద్య- అక్షరాస్యత విభాగం, అలాగే మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ పరిధిలోని పశుసంవర్ధక-పాడిపరిశ్రమ విభాగం, మహిళా-శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తుంది.

ఆహార, ప్రజా పంపిణీ విభాగం ఇచ్చిన సమాచారం ప్రకారం.. బలవర్ధకమైన ఆహారాలకు ప్రాధాన్యమిస్తూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2018లో అనీమియా ముక్త్ భారత్ (ఏఎంబీ) కార్యక్రమాన్ని ప్రారంభించింది. బియ్యంలో బలవర్ధక పోషకాలను జోడించే ప్రయోగాత్మక కార్యక్రమం 2019లో ప్రారంభమైంది. వరి ప్రధాన ఆహారంగా తీసుకునే వారి కోసం దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని భారీగా విస్తరించేందుకు 2022లో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2024 మార్చి నాటికి, ఆహార భద్రత కార్యక్రమాల కింద మిల్లు నుంచి వచ్చిన బియ్యం పంపిణీ స్థానంలో బలవర్ధకమైన పోషకాలను జోడించిన బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. అన్ని ప్రభుత్వ పథకాల కింద అందరికి బలవర్ధకమైన బియ్యం సరఫరాను 2028 డిసెంబర్ వరకు కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనికి భారత ప్రభుత్వం 100 శాతం నిధులను (రూ. 17,082 కోట్లు) సమకూరుస్తుంది.

పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం అందించిన సమాచారం ప్రకారం.. పీఎం పోషణ్ పథకం కింద భోజనం తయారీకి పోషకాలను జోడించిన బియ్యాన్ని ఉపయోగిస్తారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బడి పిల్లల్లో సూక్ష్మపోషక లోపాలను పరిష్కరించడం దీని ముఖ్యోద్దేశం. రక్తహీనతను నివారించడం లక్ష్యంగా.. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 కలిగిన బియ్యాన్ని ఆహార- ప్రజా పంపిణీ శాఖ సరఫరా చేస్తోంది. ఈ ప్రక్రియకు అయ్యే ఖర్చును భారత ప్రభుత్వం భరిస్తుంది. ఈ పథకం కింద భోజనం తయారీలో రెండింతల పోషకాలను జోడించిన ఉప్పు (డబుల్ ఫోర్టిఫైడ్ సాల్ట్ - డీఎఫ్ఎస్), బలవర్ధక పదార్థాలను జోడించిన వంటనూనె (విటమిన్లు ఎ, డి) ఉపయోగించాలని మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. ఈ వంటనూనె విటమిన్ ఎ, డి లోపాలను నివారించడంలో సహాయపడుతుంది. ప్రభుత్వం అందించే ఉప్పు ఐరన్ లోపాన్ని, రక్తహీనతను, గాయిటర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. బలవర్ధక పోషకాలను జోడించిన బియ్యం, గోధుమ పిండి రక్తహీనతను తగ్గించడానికి ఉపయోగపడడంతోపాటు పిల్లల్లో మానసిక, భావోద్వేగ, నాడీపరమైన ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది.

ఈ ప్రశ్నకు సంబంధించి సమాచారం తమవద్ద లేదని పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ పేర్కొన్నది. అయితే, ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించి పోషకాహార లోపాన్ని నిర్మూలించడంతోపాటు పాలు, బలవర్ధకమైన పాల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా.. గుజరాత్‌లోని ఆనంద్‌లో 2015లో రిజిస్టర్డ్ సంస్థ, ట్రస్టు అయిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) ఫౌండేషన్ ఫర్ న్యూట్రిషన్ (ఎన్ఎఫ్ఎన్) ఏర్పాటైందని వారు పేర్కొన్నారు. విరాళాలు, ఆర్థిక సాయం, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) విరాళాల నుంచి నిధుల ద్వారా.. పోషకాహార లోపం గురించి అవగాహన పెంచడంతోపాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. 'గిఫ్ట్ మిల్క్' కార్యక్రమం కింద.. ఎన్ఎఫ్ఎన్ ద్వారా 7.10 లక్షల లీటర్ల పాలను పంపిణీ చేశారు. ఇది 35.4 లక్షల పిల్లలు ఒక రోజులో వినియోగించే పాలతో సమానం. 11 రాష్ట్రాల్లోని 257 పాఠశాలల్లో దాదాపు 41,700 మంది పిల్లలకు దీని ద్వారా ప్రయోజనం కలుగుతుంది.

మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడా ఈ ప్రశ్నకు వారి వద్ద సమాచారం లేదని పేర్కొన్నది. అయితే, 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి ప్రసంగానికి అనుగుణంగా 2021-22 నుంచి గోధుమ ఆధారిత పోషకాహార కార్యక్రమం (డబ్ల్యూబీఎన్పీ), కౌమార బాలికల పథకం (ఎస్ఏజీ) కింద సాధారణ బియ్యానికి బదులు బలవర్ధకమైన పోషకాలను జోడించిన బియ్యాన్ని అందిస్తున్నట్టు వారు తెలిపారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి సూక్ష్మపోషకాల లోపం వల్ల స్త్రీలు, పిల్లలలో తలెత్తే పోషకాహార లోపం, రక్తహీనతను ఎదుర్కోవడంలో ఇది సహాయపడుతుంది.

ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ విషయానికొస్తే... దేశంలో ఆహార ప్రాసెసింగ్ రంగ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మూడు ప్రధాన పథకాలను ఆ శాఖ అమలు చేస్తోంది. వాటిలో 2 కేంద్ర ప్రభుత్వ పథకాలు - ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన (పీఎంకేఎస్‌వై), ఆహార శుద్ధి పరిశ్రమ కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐఎస్ఎఫ్‌పీఐ). మరొకటి కేంద్ర ప్రాయోజిత పథకం- ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అధికారికీకరణ (పీఎంఎఫ్ఎంఈ) పథకం. వ్యవసాయ క్షేత్రం నుంచి రిటైల్ దుకాణం వరకు సరఫరా వ్యవస్థ సమర్థ నిర్వహణ, రైతులకు మెరుగైన రాబడిని అందించడంలో సహాయపడడం, ఉపాధి అవకాశాల కల్పన, వృథాను తగ్గించడం, ప్రాసెసింగ్ స్థాయిని పెంచడం, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల ఎగుమతిని పెంచడం ద్వారా ఆధునిక ఆహార శుద్ధి మౌలిక సదుపాయాలను పెంచడం ఈ పథకాల ప్రధాన లక్ష్యాలు. ఈ మూడు పథకాలను డిమాండు ఆధారంగా దేశవ్యాప్తంగా అమలు చేస్తారు. ఫుడ్ ప్రాసెసింగ్ లోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఫుడ్ ప్రాసెసర్లు, తయారీదారులు తమ ప్రాసెసింగ్ పరిశ్రమల కోసం ఆధునిక మౌలిక సదుపాయాలు/సాంకేతికతలను సృష్టించుకునేందుకు ఆర్థిక సాయాన్ని పొందేలా చేయూతనివ్వడం కూడా ఈ పథకాల ప్రధానోద్దేశం.

ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ రవనీత్ సింగ్ ఈ రోజు లోక్‌సభలో ఇచ్చిన ఓ లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు..

# కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్

న్యూఢిల్లీ, ఆగష్టు 22:కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్( కేడబ్ల్యూడీటీ-ఎఎ) తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి 30.12.2010న సమర్పించింది. ఐఎస్ డబ్ల్యూఆర్ డీ చట్టం 1956, సెక్షన్ 5(2) ప్రకారం తీసుకున్న నిర్ణయాన్ని కూడా నివేదికలో పేర్కొంది. అనంతరం అదే చట్టంలోని సెక్షన్ 5(3) ప్రకారం మరిన్ని వివరాలు ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్రాలు ట్రైబ్యునల్ ను కోరాయి. తదనుగుణంగా ఐఎస్ డబ్ల్యూఆర్ డీ చట్టం 1956, సెక్షన్ 5(3) ప్రకారం మరో నివేదికను 29.11.2013న ట్రైబ్యునల్ సమర్పించింది. అందులో అప్పటి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలకు కృష్ణా జలాలు కేటాయించాలని సూచించింది. రాష్ట్రాల అభ్యర్థన మేరకు భవిష్యత్తులో ట్రైబ్యునల్ అవార్డు పునఃసమీక్షకు రావచ్చు. గతంలో వివిధ ట్రైబ్యునళ్లు కూడా తాము చేసిన కేటాయింపులను నిర్దిష్ట కాలం తరువాత పునఃసమీక్ష చేయాలని సూచించడమే ఇందుకు కారణం.

30.12.2010న కేడబ్ల్యూడీటీ-ఎఎ ఇచ్చిన నివేదికను అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు మూడు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిఫరెన్స్ పిటిషన్లపై ట్రైబ్యునల్ తీసుకునే నిర్ణయమేదైనా సరే.. చట్టంలోని సెక్షన్ 6 (1) ప్రకారం అధికారిక గెజిట్‌లో ప్రచురించకూడదని 16.09.2011న వెలువరించిన ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు స్టే విధించటంతో 29.11.2013 నాటి ట్రైబ్యునల్ నిర్ణయాన్ని నోటిఫై చేయలేదు.

తదుపరి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని సెక్షన్ 89లో ఉన్న సూచనలను పరిష్కరించడానికి ట్రైబ్యునల్ కాల పరిమితిని ప్రతి ఏటా పొడిగిస్తూ వచ్చారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 01.08.2025 నుంచి అమల్లోకి వచ్చే విధంగా కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-ఎఎ కాలపరిమితిని మరో ఏడాది పాటు పెంచింది. దానికి సంబంధించి 10.07.2025వ తేదీతో గెజిట్ నోటిఫికేషన్ నెం.3221(ఇ)ని 15.07.2025న ప్రచురించింది.

ఈ విషయాన్ని కేంద్ర జల శక్తి సహాయ మంత్రి శ్రీ రాజ్ భూషణ్ చౌదరి ఇవాళ లోక్ సభలో ఒక ప్రశ్నకిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు.

# టేకులపల్లిలో రూ.2 కోట్లకు పైగా విలువైన గంజాయి పట్టివేత



ఖమ్మం, ఆగష్టు 22:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని వెంకట్యాతండా సమీపంలో పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. కేసు వివరాలను ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను శుక్రవారం వెల్లడించారు. గురువారం సాయంత్రం వెంకట్యాతండా సమీపంలో సీసీఎస్, టేకులపల్లి పోలీసులు సంయుక్తంగా వావాన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన లారీ( ఖీఏ06ఉ అ0833 )ని చెక్ చేయగా అందులో 424.950 కేజీల గంజాయి లభించింది. దీని విలువ రూ.2 కోట్ల 12 లక్షల 47 వేలుగా తెలిపారు. నిందితులు గంజాయిని కొనుగోలు చేసి ఒడిశా నుంచి భద్రాచలం, పాల్వంచ మీదుగా రాజస్థాన్ తరలిస్తున్నట్లుగా సమాచారం.

నిందితుల్లో ప్రభులాల్ గుర్జర్, శివరాజ్ గుర్జర్ పట్టుబడ్డారు. రాంబాబు, నారాయణ గుర్జర్ పరారీలో ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ఐ రాజేందర్, బోడ్ ఎస్ఐ శ్రీకాంత్, సీసీఎస్ సిబ్బంది, సీఐ రమాకాంత్, ఎస్‌సీ ప్రవీణ్ పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో మంచి భవిష్యత్‌కు బాటలు : బొల్లు రాంబాబు

నల్గొండ, ఆగషు 22: పుస్తక పఠనంతో విద్యార్థులు మేధాశక్తిని పెంచుకుని తమ భావి జీవితాలకు ఉన్నత బాటలు వేసుకోవాలని కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు బొల్లు రాంబాబు అన్నారు. శుక్రవారం పబ్లిక్ క్లబ్‌లో నవ తెలంగాణ పబ్లిషర్స్ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను సందర్శించిన తేజ టాలెంట్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రాథమిక విద్యా దశ నుండి విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా అధ్యయనం చేయాలన్నారు. భవిష్యత్‌లో పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ఇప్పటి నుండే ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలను అవగతం చేసుకునేందుకు పుస్తక పఠనం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు, రచయిత ఉప్పాల కృష్ణమూర్తి, వంశీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైకోర్టు అనుమతి వచ్చినంకనే సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



కరీంనగర్, ఆగష్టు 22:సాదా బైనామా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. పీవోటీ కేసులలో కొత్త అసైన్‌మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల సిద్ధం చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారంపై అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు.

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.

రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ చేసి, దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు బీ గంగయ్య, కే సురేష్ , సర్వే ల్యాండ్ రికార్డ్స్? ఏడీ శ్రీనివాస్ , తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు

జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. హై స్కూల్ విద్యా బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 6-9వ తరగతి విద్యార్థులకు బేసిక్స్?? నుంచి నేర్పడం చాలా అవసరమని, ప్రతీ సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా బోధన ఉండాలన్నారు. 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాలపై కనీస పరిజ్ఞానం ఉండాలని, ఉపాధ్యాయులు ప్రతీ పాఠ్యాంశానికి సంబంధించి టీఎల్ఎం తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డీఈవో మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన అభివృద్ధి : మోకు కనకా రెడ్డి

వరంగల్, ఆగష్టు 22: ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ సమావేశం బండకింది బాల నారాయణ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కనకా రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం లోపించి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించు కోకపోవడం దారుణం అన్నారు.

గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక సమస్యల మీద సర్వే నిర్వహించామని తెలిపారు. గ్రామాలలో రైతులకు యూరియా కొరతతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ , మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, బైరగొని బలరాములు, అన్నెబోయిన రాజు, గొల్లకొండ ఈదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఈజీపీ ద్వారా ఎస్సీ, గ్రామీణ లబ్ధిదారులకు.... అధిక సబ్సిడీ, తక్కువ పెట్టుబడి

న్యూఢిల్లీ, ఆగష్టు 22:ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమాన్ని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంస్థ ద్వారా ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. ఇది ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ఏర్పాటు చేసిన కేంద్ర పథకం. వ్యవసాయేతర రంగంలో కొత్త సూక్ష్మ సంస్థలను స్థాపించడానికి భవిష్యత్తు పారిశ్రామికవేత్తలకు సహాయం చేస్తుంది. పీఎమ్ జీపీ పథకం పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు, అదీ షెడ్యూల్డ్ కులాలకు చెందిన లబ్ధిదారులను ప్రత్యేక వర్గం కింద పరిగణిస్తారు. వీరు అధిక సబ్సిడీ రేటు పొందడతో పాటు, ప్రాజెక్ట్ వ్యయంలో తక్కువ పెట్టుబడి పెడితే సరిపోతుంది.

సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ వరంగల్ సహా దేశవ్యాప్తంగా 'జాతీయ షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగల కేంద్రం' పథకాన్ని అమలు చేస్తోంది. ఇది ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన పథకం. లబ్ధిదారులు ప్రభుత్వ కొనుగోలులో పాల్గొని, ఎస్సీ, ఎస్టీ ఎమ్ఎస్సీఈల నుంచి నిర్దేశిత 4 శాతం కొనుగోలు లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తుంది.. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య శక్తి పెంపు, మార్కెట్ అనుసంధానం, ఆర్థిక సౌకర్యాలు, టెండర్ బిడ్‌లో పాల్గొనడం వంటి అంశాలలో వృత్తిపరమైన సహకారం అందించేందుకు అనేక చర్యలు చేపట్టారు.

ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం కింద సభ్యుల రుణ సంస్థలు ( ఉదా.. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు లబ్ధిదారులకు ఎలాంటి పూచికత్తు లేకుండా రుణాలు అందిస్తాయి. రుణం తీసుకునేందుకు అర్హత కలిగి చిన్నగా వ్యాపారం చేసుకోవాలనుకునే వారు ఎవరైనా పీఎమ్ ఎమ్ వై కింద 20 లక్షల వరకు రుణం పొందవచ్చు. ఈ మొత్తాన్ని తయారీ, వ్యాపారం, సేవా రంగాలలో ఆదాయాన్ని సృష్టించే కార్యకలాపాల కోసం వినియోగించుకోవచ్చు. ఈ రుణాలను నాలుగు విభాగాలుగా విభజించారు. అవి శిశు (రూ. 50,000 వరకు రుణాలు), కిశోర్ (రూ. 50,000 నుంచి రూ. 5 లక్షల వరకు రుణాలు), తరుణ్ (రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు రుణాలు). అయితే ముందు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించిన వారికి మాత్రమే తరుణ్ ప్లస్ (రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు) కేటగిరీ కింద రుణాలు ఇస్తారు.

ఈ సమాచారాన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ శోభా కరంద్లాజే నేడు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధాన రూపంలో అందించారు.

# వైసిపి ఎంపిపి పురుషోత్తంరెడ్డిపై దాడి

అమరావతి ఆగష్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీసత్యసాయి జిల్లాలో వైసిపి ఎంపిపి పురుషోత్తంరెడ్డిపై దాడి జరిగింది. ఆలయానికి వెళ్లి వస్తుండగా పురుషోత్తంరెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. టిడిపి నేతలే తనపై దాడి చేశారని పురుషోత్తంరెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. దాడికి నిరసనగా హిందూపురంలో వైసిపి నేతలు ఆందోళన చేపట్టారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపణలు చేశారు.



# మహిళా శక్తిని చాటుతూ తెలంగాణలో మార్పు తీసుకురావాలి

## -రానున్న కాలంలో బీజేపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
## -బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు

చేవెళ్ల(హైదరాబాద్) ఆగష్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మహిళా శక్తిని చాటుతూ తెలంగాణలో మార్పు తీసుకురావాలని, రానున్న కాలంలో బీజేపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు.. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో బీజేపీ మహిళా సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు గారు మాట్లాడుతూ మహిళా సమ్మేళనానికి ఇంత పెద్ద ఎత్తున మహిళలు సభకు తరలివచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పర్యటనలో భాగంగా గ్రామంలో మహిళా రైతు కూలీలను కలిసి, "5 కిలోల ఉచిత బియ్యం ఎవరిస్తున్నారు" అని అడగగా ప్రతి ఒక్కరూ "మోదీ గారు" అని సమాధానం ఇచ్చారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ముద్రా రుణాలు వంటి పథకాల ద్వారా మహిళలకు సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చింది. మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఆర్థిక సాయం, ఆడబిడ్డల పెళ్లికి రూ. 1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పింది. 18 ఏళ్లు నిండిన యువతులకు స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఈ వాగ్దానాలు అమలు కాలేదు. రైతులకు రైతుభరోసా కూడా ఇవ్వడం లేదు. త్వరలో సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు రానున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలకు బుద్ధి చెప్పేలా, నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యతను, చేస్తున్న సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బీజేపీని గెలిపించాలి. దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళేది మహిళలే. మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ప్రధానమంత్రి జన్ ధన్ యోజనతో మహిళలకు బ్యాంక్ ఖాతాలను ప్రారంభించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించింది. గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం ద్వారా మహిళా శక్తికి గౌరవం ఇచ్చింది. ఉజ్వల యోజనతో పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తోంది. బేటీ బచావో, బేటీ పడావో కింద బాలికల రక్షణ, విద్యా ప్రోత్సాహం అందిస్తోంది. ముద్రా యోజన ద్వారా మహిళలకు పూచీకత్తు లేకుండా వ్యాపార రుణాలు అందజేస్తోంది. డప్ ఇండియా మిషన్ ? మహిళా వ్యాపారవేత్తలకు పెట్టుబడి కోసం రుణాలు మంజూరు చేస్తోంది. ముద్రా యోజన కింద సూక్ష్మ, చిన్నతరహా వ్యాపారాలు చేసే మహిళలకు రుణాలు మంజూరు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. కేవలం ఫ్రీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అది కూడా బస్సుల సంఖ్య తగ్గించి, ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తోంది. కాబట్టి మహిళా శక్తిని చాటుతూ తెలంగాణలో మార్పు తీసుకురావాలి. రానున్న కాలంలో బీజేపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.



# వీధి కుక్కలను స్టెరిలైజ్ చేసి, వాటిని రిలీజ్ చేయాలి - సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ ఆగష్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వీధి కుక్కల అంశంలో సుప్రీంకోర్టు తన గత తీర్పును సవరించింది. వీధి కుక్కలను స్టెరిలైజ్ చేసి, వాటిని రిలీజ్ చేయాలని ఇవాళ అత్యున్నత న్యాయ స్థానం తన తాజా తీర్పులో ఆదేశించింది. ఢిల్లీలో ఎక్కడ నుంచి తీసుకెళ్లిన కుక్కలను, స్టెరిలైజ్ చేసిన తర్వాత వాటిని అక్కడే వదిలేయాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. వీధి కుక్కలను షెల్టర్లలో వేయడం వల్ల.. ఆ షెల్టర్లు కిక్కిరిసిపోయాయని, దాని వల్ల వీధి కుక్కల ఆరోగ్యం ఆందోళనకరంగా మారినట్లు కోర్టు వెల్లడించింది.

# పాల బిల్లులు చెల్లించకుంటే మదర్ డైరీ ముట్టడి


## -రాజాపేట పాల సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ హెచ్చరిక



యాదగిరిగుట్ట,ఆగస్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రైతులకు మదర్ డైరీ బాకీ పడిన పాల బిల్లులను తక్షణమే చెల్లించాలని... లేని పక్షంలో మూడు రోజుల్లో మదర్ డైరీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన రాజాపేటలో మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల చెల్లింపు తర్వాతనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో గతంలో గెలిచిన ఆరుగురు డైరెక్టర్ల కృషి శూన్యమన్నారు. సకాలంలో పాల బిల్లులు ఇప్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ,ఆ తర్వాత నిస్సహాయంలుగా మారిన డైరెక్టర్లు తమ తమ పదవులకు రాజీనామా చేయడం మంచిదన్నారు. ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి పెండింగ్ పాల బిల్లులు వచ్చేలా కృషి చేయాలని డైరెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం విజయ డైరీ కి ఇస్తున్న మాదిరిగా మదర్ డైరీ కి కూడా డబ్బులు సకాలంలో ఇస్తే ఈ దుస్థితి రైతులకు పట్టేది కాదన్నారు. రెండు జిల్లాలలోని ప్రభుత్వ హాస్టల్లలో మదర్ డైరీ పాలకు బదులు విజయ డైరీ పాలు వచ్చేలా ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ప్రతినిత్యం భారీ పరిమాణంలో నెయ్యి అవసరం పడుతుందని.. సరఫరా ఆర్డర్ కాపీ మాత్రం సాధించ లేకపోయారని సందిల భాస్కర్ గౌడ్ విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో చైర్మన్ లు పోసుకొండ దశరథ, నీల బిక్షపతి, నీల రాజు, పోసు గొండ మధు, రైతు సంఘం నాయకులు పులి చంద్రమౌళి, యామ జగదీష్, బాబు, కాకల ఐలయ్య పాల్గొన్నారు

# భారత్‌ను టారిఫ్ కింగ్..

## -వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మాటల దాడి



న్యూ డిల్లీ ఆగస్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి భారత్‌పై తన మాటలతో తీవ్రంగా దాడి చేశారు. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా పేర్కొన్నారు. చౌకైన రష్యన్ చమురు ఒప్పందంతో లాభం పొందేందుకు భారత్ ఓ పథకాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. అయితే, ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరంగా ఉంచేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకోవాలని గత కొన్నేళ్లుగా అమెరికా, భారత్ కు చెబుతోందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఒక ఆప్షన్‌గా ఎంచుకోవాలని కూడా అగ్రరాజ్యమే సూచించిందని రష్యా పర్యటనలో వెల్లడించిన విషయం తెలిసిందే. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌కు దగ్గరవుతోందని నవారో పేర్కొన్నారు. ట్రంప్ భారత ఉత్పత్తులపై సుంకాన్ని 50శాతానికి రెట్టింపు చేసినప్పటి నుంచి భారతదేశం-అమెరికా మధ్య సంబంధాలు దిగజారుతున్నాయని నవారో అమెరికాలో విలేకరులతో సమావేశం లో మాటాడారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమయ్యే ముందు వరకు భారతదేశం దాదాపుగా రష్యన్ చమురును కొనుగోలు చేయలేదని.. మొత్తం అవసరంలో దాదాపు ఒకశాతం.. కానీ ఇప్పుడు అది 35శాతానికి పెరిగిందన్నారు. ఇంతకు ముందు సైతం నవారో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల ఆయన భారత్‌పై విమర్శల దాడి చేయడం ఇది రెండోసారి. మూడురోజుల కిందట ఫైనాన్షియల్ టైమ్స్‌లో చమురు కొనుగోళ్లపై ప్రశ్నించారు. ఇంధన అవసరాలకు రష్యా చమురు అవసరమని భారత్ చేస్తున్న వాదనలు తప్పని.. చౌకైన ముడి చమురును కొనుగోలు చేసి, రిఫైనరీల్లో ప్రాసెస్ చేసి ఆపై యూరప్, ఆఫ్రికా, ఆసియా దేశాల్లో అధిక ధరలకు పెట్రోల్, డీజిల్ ఉత్పత్తులను విక్రయిస్తుందన్నారు. ఇది భారత్‌కు పూర్తిగా లాభదాయకంగా ఉందని.. అమెరికాకు భారతదేశంతో భారీ వాణిజ్య లోటు ఉందని సుంకాల విషయానికి వస్తే భారత్ రాజులాంటిదని అక్కసు వెల్లగక్కారు. భారత్ సుంకాలు అమెరికాతో పాటు కంపెనీలపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. భారత్‌కు వస్తున్న ఆదాయం రష్యా నుంచి కొనుగోలు చేసే చమురు ద్వారానే వస్తుందని నోరుపారేసుకున్నారు. భారత్ నుంచి వచ్చే ఆదాయంతో రష్యా ఆయుధాలను తయారు చేసి ఉక్రెయిన్‌పై దాడి చేస్తుందని.. అమెరికన్ పన్ను చెల్లింపుదారులు తమ ప్రభుత్వం ద్వారా ఉక్రెయిన్‌కు సహాయం చేసేందుకు మరిన్ని డబ్బు, ఆయుధాలను ఇవ్వాల్సి వచ్చిందన్నారు.

# 16 లక్షల 75 వేల విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలి..

## - సంక్షేమ భవన్ వద్ద విద్యార్థుల మహాధర్నా.. దద్దరిల్లి న సంక్షేమ భవన్ ..
## - 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ల బకాయిలు చెల్లించాలని డిమాండ్..
## -రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక



హైదరాబాద్ ఆగస్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);16 లక్షల 75 వేల విద్యార్థుల 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాడ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వం లో శుక్రవారం సంక్షేమ భవన్ వద్ద విద్యార్థుల మహాధర్నా నిర్వహించారు. .. సంక్షేమ భవన్ దద్దరిల్లి పోయింది ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తన మొద్దు నిద్రని వీడకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరి క. నిధుల విడుదలకు అడ్డుకట్ట వేస్తూ గాల్లో దీపంగా మారిన విద్యార్థులు చదువులు.. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు విద్యార్థుల స్కాలర్షిప్లు చెల్లించరా? మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదుపది నెలలుగా విద్యార్థులు రోడ్డు మీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఆర్థిక శాఖ కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది కానీ అంటే పట్టించుకోవడం లేదు... ఆర్థిక శాఖ వైఖరి మార్చుకోకపోతే తీవ్ర తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, విద్యార్థులు స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. దీని వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ఫీజు బకాయిలను వెంటనే చెల్లించకపోతే తీవ్ర స్థాయి ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమణంలో -- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.


# నృసింహుని భక్తుడను... ధర్మకర్తకు అర్హుడను

## -దేవస్థానం అభివృద్ధిలో ఉమ్మడి సుడుగు కుటుంబాల త్యాగ చరిత్ర మాది: జీవన్ రెడ్డి

యాదగిరిగుట్ట, ఆగస్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధిలో వంట పొలాలు, భూములు ,ఇండ్లు త్యాగం చేసిన... విరాళాలు ఇచ్చిన దాతలుగా ఉమ్మడి సుడుగు కుటుంబాల చరిత్ర తమదని సుడుగు జీవన్ రెడ్డి అన్నారు. శ్రీ స్వామివారి సేవలో తమ సుడుగు కుటుంబాలు తరతరాలుగా పునీతం అవుతున్నాయని... ధర్మకర్తగా అవకాశం ఇస్తే మరింతగా దేవస్థానం అభివృద్ధికి ,భక్తుల మౌలిక సదుపాయాల కల్పనకు ధర్మబద్ధంగా, నిస్వార్థంగా , ఒక భక్తుడిగా అంకితభావంతో పనిచేస్తానని ఆయన అన్నారు. ఆనాడు శ్రీ స్వామివారి పూజలకు తులసివనం , పూల మొక్కలు పెంచడానికి, యాత్రికుల వసతికి కాటేజీలు నిర్మించడానికి పది ఎకరాల విలువైన భూమిని ఇచ్చామని... అదే నేడు తులసి కాటేజిగా దేవస్థానం చరిత్రలో ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఇటీవల దేవాలయ పునర్నిర్మాణంలో కోట్లాది రూపాయల విలువైన రెండున్నర ఎకరాల భూమిని తమ సుడుగు కుటుంబాలు ఇచ్చాయని సుడిగు జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇక కొండ చుట్టూ నిర్మించిన రింగ్ రోడ్డు లో తమ సుడుగు కుటుంబాలు అత్యంత విలువైన ఇండ్లు, దుకాణాలు కోల్పోవడం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వం పునరావాసం కింద ప్రత్యామ్నాయ ఉపాధి నిమిత్తం ఇతరులకు ఇచ్చిన విధంగా తమ కుటుంబాలకు షాపులు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. తమ ఇంటి పక్కనే దేవస్థానం విద్యుత్ జనరేటర్ ఉందని... నిరంతరం జనరేటర్ చప్పుడుతో తమ కుటుంబాలలో పిల్లలు సజావుగా చదువుకునే వీలు లేకుండా పోయిందని తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. సంపూర్ణ భక్తి భావంతో శ్రీ స్వామివారి అంతరాలయంలో బంగారు తాపడం నిమిత్తం ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళంగా తాను స్వయంగా సమర్పించానని తెలిపారు. ధర్మకర్తగా తనకు పని చేసే మహద్భాగ్యం కల్పించాల్సిందిగా ప్రభుత్వానికి త్వరలో విజ్ఞప్తి చేస్తానని జీవన్ రెడ్డి దేవునికి నమస్కరిస్తూ చెప్పారు . ధర్మకర్తల మండలి ఏర్పాటు సందర్భంగా తన పేరును తప్పక పరిశీలిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు

# అసెంబ్లీ లో ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

## -ఆశ్చర్యంతో హర్షధ్వానాలు చేసిన బీజేపీ ఎమ్మెల్యేలు



బెంగళూరు ఆగష్టు22(ఎక్స్ ప్రెస్ న్యూస్ ); కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార మార్పిడి వ్యవహారం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్ ను సీఎంగా చూడాలని మెజారిటీ ఎమ్మెల్యేలు కోరుకుంటు న్నారు. ఈ విషయలో ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చ నడిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అసెంబ్లీలో ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించడం ఆసక్తికరంగా మారింది. డీకే చర్యతో బీజేపీ ఎమ్మెల్యేలు ఆశ్చర్యంతో హర్షధ్వానాలు చేశారు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటనపై చర్చ సందర్భంగా ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోక్.. శివకుమార్‌కు ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. దీనికి ప్రతిస్పందనగా డీకే ఆర్ఎస్ఎస్ గీతం 'నమస్తే సదా వత్సలే' ఆలపించారు. డీకే ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించడంతో అక్కడున్న బీజేపీ ఎమ్మెల్యేలంతా ఒక్కసారిగా ఆశ్చర్యా నికి గురయ్యారు. గట్టిగా బల్లలు చరిచారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. సీఎం కుర్చీ ఇవ్వకుంటే తాను బీజేపీలో చేరుతానని కర్ణాటక కాంగ్రెస్‌కు డీకే హింట్ ఇచ్చారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ పాటను ఆలపించడంతో అసెంబ్లీలో గందరగోళం, వాగ్వాదం నెలకొంది.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

## -కమిషనర్ పీవీ. శ్రీనివాస్ రావు

జోగులాంబ గద్వాల, ఆగష్టు 22: పాలనలో పారదర్శకత కోసమే 2005 లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్‌ను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మివ్వాలని ఆదేశించారు.

మూడు సంవత్సరాల నుంచి 17వేల ఆర్టీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన దుకు అధికారులు కృషి చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ మాట్లాడుతూ యాక్ట్ లో 31 సెక్షన్లు




అధికారులకు సూచించారు. శుక్రవారం జోగులాంబ గద్వాల కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై పీఐవో, అపిలెట్ అధికారులకు చట్టం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో జోగులాంబ గద్వాల జిల్లా ఒకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సమయానికి, పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధాన పరిష్కరించేందుకు జిల్లాల్లో పర్యటనలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎనిమిది జిల్లాల్లో పర్యటించి కేసులను అక్కడికక్కడే పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదు ద్దేశంతో వినియోగించుకోవాలన్నారు.

అధికారులు చట్టం పట్ల భయం విడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని తెలిపారు. చట్టం అమలులో మన దేశం ప్రపంచ స్థాయిలో 8వ స్థానంలో ఉన్నదని, రాబోయే రోజులలో నెంబర్ వన్‌గా నిలిపేం ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు దేశాల భూపాల్, శ్రీమతి వైష్ణవి మేర్ల అధికారులకు ఆర్టీఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో అలివేలు, వివిధ శాఖల పీఐవోలు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం

మహబూబాబాద్, ఆగష్టు 22:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించిన ఈజీఎస్ పనులు మరియు పంచాయతీరాజ్ కు సంబంధించిన పనులను మండల అధికారులు మరియు గ్రామ ప్రత్యేక అధికారులతో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగినది. అనంతరం గ్రామసభలు నిర్వహించి అట్టి పనుల పై మరియు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై వివరించడం జరిగింది. పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా వడ్డేకొత్తపల్లి గ్రామంలో డ్రై ఎండ్ కమ్యూనిటీ సోక్ పిట్టును పెద్దవంగర ఎంపిడిఓ బోడేపూడి వేణుమాధవ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డే కొత్తపల్లి ఆరోగ్య ఉపకేంద్రం హెల్త్ ఆఫీసర్ ఈ రాజుకుమార్,టెక్నికల్ అసిస్టెంట్ సుధగాని యాకయ్య, పంచాయతీ కార్యదర్శి బిర్రు పరమేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎనగందుల హరీష్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ కు ఘన నివాళులు నేటితరం జర్నలిస్టులకు దిక్సూచి: ఉప్పల శ్రీనివాస్ గుప్తా..




హైద్రాబాద్ :ఆగస్టు 22..(ఎక్స్ ప్రెస్ న్యూస్) తొలి తరం జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ కు రాచకొండ ప్రెస్ క్లబ్, ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రింగ్ రోడ్లో జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు షోయబుల్లాఖాన్ను దిక్సూచిగా చేసుకోవాలని, ఆయన ఆశయాలకి అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రెస్ క్లబ్స్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ పొట్లపల్లిని, ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ ను అభినందించారు. అశోక్ గౌడ్ పొట్లపల్లి మాట్లాడుతూ తొలితరం జర్నలిస్టుగా పేరొందిన షోయబుల్లా ఖాన్ మహబూబాబాద్ నుండి హైదరాబాద్ పట్టణానికి వచ్చి సమసమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకున్నారని మొదట షోయబ్ 'తేజ్ 'ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా నిరంకుశ నిజాం ప్రభుత్వం, అతని తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచకాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించారని,ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం లో చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. తేజ్ పత్రిక తర్వాత మందుముల నర్సింగరావు ఆధ్వర్యంలో వెలువడు తున్న 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రి కలో చేరి పాలకవర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడని,కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను కూడా మూసివేయించింది. తన భార్య, తల్లి ఆభరణాలు అమ్మి 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించారని 'ఇమ్రోజ్' అంటే 'నేడు' అని అర్థం. 'ఇమ్రోజ్' దినపత్రిక తొలి సంచిక 1947 నవంబరు 1 వ తేదీన వెలువడి, నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని ఆయన సంపాదకీయాలలో పేర్కొన్నాడు. 'పగటి ప్రభుత్వం – రాత్రి ప్రభుత్వం' పేరుతో 1948 జనవరి 29 న ఒక వ్యాసంలో ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థపై ఎందుకు నిషేధం విధించదు ? అం టూ తీవ్ర విమర్శనాస్త్రాలు సంధిం చాడు. తాబేదారులైన ఖాసీం రజ్వి సేన ఓలు ఆయనను ఆగస్టు 22 19 48న అంతమొందించారని అన్నారు.. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పర్వతాలు నంబి, రామకృష్ణ గౌడ్ మా దగోని,లక్ష్మీనారాయణ గౌడ్ బోయ పల్లి, బట్టు లక్ష్మీనారాయణ తదితరు లు పాల్గొని షోయబ్ అమర్ రహే నినాదాలతో ఘన నివాళులర్పించారు.

# హ్యూస్టన్‌లో దిగ్విజయంగా 14వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు



న్యూఢిల్లీ, ఆగష్టు 22:అమెరికాలోని హ్యూస్టన్‌లో 14వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు వైభవంగా జరిగింది. తెలుగు భాషా, సాహిత్యాలకు మాత్రమే ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి సంయుక్త నిర్వహణలో ఈ నెల 16, 17వ తేదీల్లో జరిగిన ఈ సాహితీ సదస్సులో భారత్ నుంచి 15 మంది ప్రముఖ సాహితీవేత్తలు, అమెరికాలో పలు నగరాల చి 75 మందికి పైగా విచ్చేసి, 28 విభిన్న వేదికలలో పాల్గొని సుమారు 250 మంది ఆహూతుల సమక్షంలో తెలుగు భాషా, సాహిత్య సౌరభాలని పంచుకున్నారు.

హ్యూస్టన్‌లో తెలుగు బడి, మన బడి బాలబాలికలకు తెలుగు నేర్పుతున్న ఉపాధ్యాయులకు గురువందన సత్కారాలతో మొదలైన ఈ జాతీయ స్థాయి సాహిత్య సదస్సును "పద్మభూషణ్" ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ లాంఛనప్రాయంగా ప్రారంభించారు. భారతదేశం నుంచి తొలిసారి అమెరికా విచ్చేసిన ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ "సినిమా సాహిత్యం, తెలుగు భాష" అనే అంశం మీద సాధికారంగా చేసిన ప్రధానోపన్యాసంతో అందరినీ ఆకట్టుకున్నారు.

కాలిఫోర్నియాలోని ఆర్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పురోభివృద్ధికి వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా తరఫున వంగూరి చిట్టెన్ రాజు, గిరిజ దంపతులు లక్ష డాలర్ల భూరి విరాళం చెక్కును సభాముఖంగా ఆ విశ్వవిద్యాలయం డైరెక్టర్ రాజు చామర్తికి అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు భాషా, సాహిత్యాలకి ఎవరో, ఏదో చేయాలనే కంటే ఉన్న వ్యవస్థలను పటిష్టం చేయాలని వంగూరి చిట్టెన్ రాజు పిలుపునిచ్చారు. దానికి ఆచార్య యార్లగడ్డ, రాజు చామర్తి సముచితంగా స్పందించారు. శాయి రాచకొండ, రాధిక మంగిపూడి, బుర్రా సాయి మాధవ్ పాల్గొన్న ఈ ప్రత్యేక వేదిక సదస్సు విశిష్ట ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈ సదస్సులో మొత్తం 17 నూతన తెలుగు గ్రంథాలు ఆవిష్కరించగా అందులో 5 వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ప్రచురణలు కావడం విశేషం. పాణిని జన్నాభట్ల నిర్వహణలో జరిగిన 'అమెరికా కథ' చర్చా వేదిక, విన్నకోట రవిశంకర్ నిర్వహణలో జరిగిన కవితా చర్చా వేదిక, బుర్ర సాయి మాధవ్‌తో శాయి రాచకొండ నిర్వహించిన ముఖాముఖి, ఉరిమిండి నరసింహారెడ్డి, శారదా కాశీవజఝు&ఝల నిర్వహించిన సాహిత్య ప్రహేళికల కార్యక్రమాలు, కథా రచన పోటీ మొదలైన ఆసక్తికరమైన అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. డాలస్ నివాసి, తానా సాహిత్య వేదిక అధ్యక్షులు, అమెరికాలో ప్రముఖ సాహితీవేత్త డా. తోటకూర ప్రసాద్‌కు వంగూరి ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారం అందించి సత్కరించింది.

రెండు రోజులపాటు 50కి పైగా వక్తలు పాల్గొన్న వివిధ ప్రసంగ వేదికలలో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, బుర్రా సాయి మాధవ్, ఈమని శివనాగిరెడ్డి, జి.వల్లీశ్వర్, రాధిక మంగిపూడి, కోసూరి ఉమాభారతి, హరి మద్దూరి, శారద ఆకునూరి, జ్యోతి వలబోజు, ఇర్షాద్ జేమ్స్, దయాకర్ మాడా, సత్యం మందపాటి, మద్దుకూరి విజయ చంద్రహాస్, కె గీత, అఫ్సర్, కల్పనా రెంటాల, వ్యాసకృష్ణ, జెపి శర్మ, కొండపల్లి నిహారిణి, విజయ సారథి జీడిగుంట, అత్తలూరి విజయలక్ష్మి, కేతవరపు రాజ్యశ్రీ తదితరులు ప్రసంగించారు. అమెరికా డయాస్పోరా కథ షష్టిపూర్తి ప్రత్యేక వేదికలో ఆచార్య కాత్యాయనీ విద్మహే, సి నారాయణస్వామి, భాస్కర్ పులికల్ ప్రసంగించారు.

సదస్సు నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేసిన వదాన్యులకు ప్రధాన నిర్వాహకులు వంగూరి చిట్టెన్ రాజు, శ్రీకాంత్ రెడ్డి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సదస్సు నిర్వాహకవర్గ సభ్యులుగా శాయి రాచకొండ, దీప్తి పెండ్యాల, శ్రీనివాస్ పెండ్యాల, ఇంద్రాణి పాలపర్తి, కోటి శాస్త్రి, పంకజ్, రామ్ చెరువు, పుల్లారెడ్డి, కావ్య రెడ్డి, ఇందిర చెరువు, శాంత సుసర్ల, ఉమా దేశభొట్ల, వాణి దూడల తదితరులు వ్యవహరించారు. రెండు రోజుల కార్యక్రమం యూట్యూబ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయబడింది.

# రాధికకు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం

హైదరాబాద్, ఆగష్టు 22: ప్రముఖ రచయిత్రి, శ్రీ సాంస్కృతిక కళాసారథి-సింగపూర్ సంస్థ ప్రధాన కార్యనిర్వాహక సభ్యురాలు రాధిక మంగిపూడి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు. 2023 సంవత్సరానికిగాను వివిధ రంగాలలో ప్రసిద్ధిగాంచిన 48 మందిని ఎంపిక చేయగా, వారిలో హాస్య రచనల విభాగంలో రాధిక ఎంపికయ్యారు. రాధిక మంగిపూడి 2016 లో సింగపూర్‌లో తన సాహితీ ప్రస్థానం ప్రారంభించి ఇప్పటివరకు 3 కథా సంపుటులు, 2 కవితా సంపుటలు, 2 పద్య శతకాలు, ఒక వ్యాస సంపుటి రచించారు.

ఆగష్టు 16వ తేదీ అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో హ్యూస్టన్ మహానగరంలో జరిగిన "14వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు"కు ప్రధాన అతిథులలో ఒకరిగా రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ' తొలిసారి అమెరికా పర్యటనతో పాటు అంతటి ప్రతిష్టాత్మక వేదికపై తాను ప్రసంగించడం, తన 8వ పుస్తకం "కథ కంచికి" అనే నూతన కథా సంపుటి సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ చేతులమీదుగా ఆవిష్కరించబడటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆ వెనువెంటనే తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారానికి ఎంపిక అవ్వడం ఇంకా ఆనందంగా ఉందని రాధిక తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారాల కమిటీ సభ్యులకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రాధిక ఈ పురస్కారం అందుకోబోవడం పట్ల శ్రీ సాంస్కృతిక కళాసారథి సంస్థ అధ్యక్షులు రత్నకుమార్, ఇతర సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు తెలుగు సంస్థల ప్రతినిధులు, డా. వంశీ రామరాజు వంటి భారత సాహితీ సాంస్కృతిక రంగ ప్రముఖులు, సాహిత్యకారులు, శ్రేయోభిలాషుల నుంచి రాధికకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా 'వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' అధ్యక్షులు, అమెరికా హాస్యబ్రహ్మ వంగూరి చిట్టెన్ రాజు, తనకు 2011లో హాస్య రచన విభాగంలో వచ్చిన అదే కీర్తి పురస్కారం మళ్ళీ తమ సంస్థ అంతర్జాతీయ సమన్వయకర్త అయిన రాధిక అందుకోబోవడం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. త్వరలో హైదరాబాద్ లో పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య నిత్యానందరావు తెలియజేశా

## మనమంతా హిందువులం... మనమంతా సోదరులం..

# విజయవంతంగా కొనసాగిన ఎస్సీ కులాల , సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం..



కరీంనగర్, ఆగష్టు 22: (నేటి నిజం ప్రతినిధి) సామాజిక సమరసత వేదిక, జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవనంలో ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. మనమంతా హిందువులం మనమంతా సోదరులం అనే నినాదంతో ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు.. ఇట్టి కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక అఖిలభారత సమరసత కన్వీనర్ శ్యాం ప్రసాద్ సామాజిక సమసరసత వేదిక అఖిలభారత కళా ప్రముఖ అప్పాల ప్రసాద్ లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఎస్సి లోని 59 కులాల వాళ్ళు ఏదో ఒక సందర్భంలో కలుస్తూ ఉండటం వల్ల, సమరసతా భావం వెల్లివిరుస్తుందన్నారు. ,ఎస్ సి లు,ఇతర కులాల వారి మధ్య అంతరాలు తొలగిపోవాలని ఆశించినట్లుగానే,ఎస్ సి కులాల మధ్య అసమానతలు తొలగించేందుకు కృషి చేయాలన్నారు. కులం పేరుతో పరిహాసాలు ఆడొద్దని,ఎక్కువ తక్కువ భేదాలు చూపొద్దని,ఇంట్లో కుటుంబ సభ్యులకు కూడా ఉపయోగించే పదాల విషయంలో జాగ్రత్తలు చెప్పాలని,కష్ట సుఖాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా బెడ ,బుడగ జంగం,.మాల జంగం,మోచి,. వాల్మీకీ,.వ మాదిగ, మాల,. గోసంగి,. నేతకాని,. మిథుల అయ్యావార్లు, .చిందు,. పెద్దమ్మల వాళ్ళు,.మాష్టి మొదలైన కుల పెద్దలకు సన్మానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి పి రామారావు ,ఎస్ సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు దావు సంతోష్, జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, ఎస్ సి పరిరక్షణ సమితి కార్యదర్శి కల్లేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలు..



కరీంనగర్, ఆగష్టు 22: (నేటినిజం ప్రతినిధి) బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ముందుగా షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోయబుల్లాఖాన్ భాగ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడని , ఆయన చరిత్రను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. షోయబుల్లా ఖాన్ ఒక తెలుగు పాత్రికేయుడని , తెలంగాణ విమోచన ఉద్యమంలో నిజాం పాలన, రజాకర్ల దురాగతాలను ఎదిరిస్తూ వార్తలు సంపాదకీయాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన అక్షర యోధుడని కొనియాడారు. ఆనాటి నిజాం ప్రభుత్వం ఆయన రచనలను నిషేధించినప్పటికీ , ఆయన మానవతా వాదిగా నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా ఆయన రచనలను ఆయుధాలుగా మార్చుకొని ప్రభుత్వ దురాగతలను ఎండగట్టారని , హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి జరిగిన ఉద్యమంలో షోయబుల్లాఖాన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ తెలంగాణ చరిత్రపుటల్లో ఒక మహోన్నత వ్యక్తిగా నిలిచిపోయారని , ఆయన ప్రజల మేలు కోసం చేసిన ఉద్యమాలు, కృషి త్యాగాలు మరువలేనివన్నారు. షోయబుల్లాఖాన్ మత దురాహంకారానికి వ్యతిరేకి అని తెలిపారు. అందుకే ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ స్ఫూర్తి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీరుద్దీన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, సమీయుల్లా అహ్మద్, షహజాద్, సాబీర్, ఫసి, ఫయాజ్ చిస్తి, అఫ్ నాన్, సైద్, ఫహాద్ తదితరులు పాల్గొన్నారు

# కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీజుల పెంపు

హైదరాబాద్ ఆగస్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీజులు నిర్ధారించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాల్ని పరిగణలోకి తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీ లు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నా యి? అనే అంశాలపైనాదృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను పరిశీలించి న తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధారించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు నిబంధనకు సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బోధనా ప్రమాణాలు, నిబంధనలు అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అనుమతి ఇచ్చింది. నాణ్యమైన బోధన, ప్లేస్‌మెంట్లు, విద్యార్థుల హాజరు, పరిశోధనలకు ప్రోత్సాహం ఆధారంగా ఫీజుల పెంపునకు పచ్చ జెండా ఊపింది. ఆధార్ ఆధారిత చెల్లింపులు, నిబంధనల అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అవకాశం కల్పించింది. అయితే ఈ ఏడాది పాత ఫీజులనే కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫీజులు పెంచాలని కొన్ని కళాశాలలు హైకోర్టును ఆశ్రయించగా కాలేజీల ఫీజుల నిర్ధారణ కోసం సమర్పించిన ప్రతిపాదనలపై ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని టీఏఎఫ్ఆర్సీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, మెంబర్ సెక్రటరీగా ఆచార్య శ్రీరాం వెంకటేష్‌తో పాటు మరో ఆరుగురిని సభ్యులుగా ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో విధానాలను పరిశీలించి సిఫారసులు చేసింది. వీటి ఆధారంగా ఫీజు నిబంధనలకు సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్‌తో పాటు అన్ని ఉన్నత విద్యా కోర్సులకు గతంలో ఉన్న ఫీజులే అమలు కానున్నాయి. ఎప్‌సెట్ సహా లాసెట్, ఎడ్‌సెట్, పీజీఈసెట్, ఐసెట్, పీఈసెట్‌ల కౌన్సెలింగ్ గత ఏడాది ఫీజులతోనే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనిని బట్టి బీటెక్, బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఎల్ ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, బీఈడీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, బీపీఎడ్, డీపీఎడ్ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు పాత ఫీజులే వర్తించనున్నాయని సమాచారం.

# బిల్లులపై గవర్నర్ లు నిర్ణయాలు తీసుకోనకపోతే .. మేం చేతులు ముడుచుకోవాలా?

## -కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ ఆగస్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు విధులను నిర్వర్తించడానికి నిరాకరిస్తే, లేదా అసెంబ్లీ లు ఆమోదించిన బిల్లులపై గవర్నర్ లు నిర్ణయాలు తీసుకోనకపోతే రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన న్యాయస్థానాల చేతులు కట్టివేయవచ్చా అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలను వినిపిస్తూ, కొంతమంది గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోని పక్షంలోరాష్ట్రాలు న్యాయపరమైన పరిష్కారానికి బదులు, రాజకీయ పరిష్కారాన్ని అన్వేషించాల్సి ఉంటుందని సూచించారు. ఆ వాదన ఆలకించిన తర్వత చీఫ్ జస్టిస్ గవాయ్ ఆధ్వర్యంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, పిఎస్ నరసింహా, ఎఎస్ చందూర్కర్ ఉన్నారు.అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను, గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించేందుకు కాలపరిమితి విధించవచ్చా అన్న ప్రశ్నపై రాష్ట్రపతి సందించిన 14 ప్రశ్నలను ఈ ఐదుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం విచారిస్తున్నది. ఏదైనా తప్పు జరిగితే, దానికి ఓ పరిష్కారం కనుగొనాలికదా అన్నిధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఎలాంటి కారణంలేకుండా తమ విధులను నిర్వర్తించక పోతే, రాజ్యాంగం నిర్దేశించిన న్యాయస్థా నం చేతులు కట్టివేస్తారా అని సిజెఐ గవాయ్ తుషార్ మెహతాను ప్రశ్నించారు. అన్ని సమస్యలకూ కోర్టు గుమ్మం ఎక్కడం పరిష్కారం కాదని, అన్ని సమస్యలనూ కోర్టు లు పరిష్కరించలేవని మెహతా అన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టంచేశారు. గవర్నర్ తగిన సమయంలో చర్య తీసుకోని పక్షంలో, బాధిత రాష్ట్రం ఆ అంశంపై కోర్టును ఆశ్రయిస్తే, అటువంచి నిష్క్రియాత్మకతపై న్యాయస్థానం సమీక్షించకుండా నిషేధించడం ఎంతవరకూ సబబు, మీ పరిష్కారం ఏమిటో చెప్పండి అని జస్టిస్ సూర్యకాంత్ మెహతాను నిలదీశారు. సొలిసిటర్ జనరల్ మాట్లాడుతూ, కొంత పట్టు విడుపులు ఉండాలన్నారు. గవర్నర్ బిల్లును ఆమోదించని పక్షంలో వెంటనే ముఖ్యమంత్రులు కోర్టులను ఆశ్రయించడం పరిష్కారం కాదు. గవర్నర్ ను కలిసి చర్చించవచ్చు. ప్రధాని, రాష్ట్రపతిని కలిసిన సందర్భాలు ఉన్నాయి. చర్చల ద్వారా చాలా సమస్యలు పరిష్కారం కావచ్చు. ప్రతిష్టంభన తొలగించేందుకు టెలిఫోన్ సంభాషణలు జరిగాయని ఆయన వివరించారు. దశాబ్దాలుగా ఏ వివాదాలు తలెత్తినా పరిష్కారానికి చర్చల పద్ధతినే అవలంభిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.ప్రతినిధులు వెళ్లి గవర్నర్ , రాష్ట్రపతిని కలుస్తారు. కొన్నిసార్లు మధ్యేమార్గాన్ని కనుగొనబడుతుంది అన్నారాయన. రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య ప్రతిష్టంభన తొలగించేందుకు కొంత రాజనీతిజ్ఞత, రాజకీయ పరిపక్వత ప్రదర్శిస్తే సరిపోతుందని మెహతా వివరించారు. గవర్నర్, రాష్ట్రపతి బిల్లులపై చర్య తీసుకోవడానికి రాజ్యాంగంలో ఎక్కడా కాలపరిమితి నిర్ణయించలేదని ఆయన గుర్తు చేశారు. ఏదైనా తప్పుజరిగితే దానికి పరిష్కారం కనిపెట్టాలని, ప్రధాన న్యాయమూర్తి గవాయ్ అన్నారు. అత్యున్నత న్యాయస్థానం రాజ్యాంగ సంరక్షకుడు అని, అది రాజ్యాంగానికి సరైన అర్థం ఇస్తుందని, దానిని అర్థం చేసుకోవాలని అన్నారు. అదే సమయంలో తుషార్ మెహతా న్యాయబద్ధత వేరే విషయం అనీ, రాజ్యాంగంలో ఏదైనా జోడించడం వేరే విషయం అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు రాష్ట్రపతిని కొంత కాలపరిమితిలోపు అలా చేయాలని నిర్దేశిస్తోందని, ఆ ఆదేశాలను తాను గౌరవించినా, అది కోర్టుకు అధికాం పరిధిని ఇవ్వబోదని సొలిసిటర్ జనరల్ అన్నారు. కేసు విచారణ కొనసాగుతోంది.

# శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాణిల్ విక్రమసింఘే అరెస్టు

కొలంబో ఆగస్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాణిల్ విక్రమసింఘే ని అరెస్టు చేశారు. సీఐడీ ఆయన్ను అదుపులోకి తీసుకున్నది. స్థానిక ఛానల్ అదా డెరనా ఈ వార్తను రిపోర్ట్ చేసింది. ఓ కేసులో వాంగ్మూలం ఇచ్చేందుకు సీఐడీ ఆఫీసుకు వెళ్లిన ఆయన్ను అరెస్టు చేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో విక్రమ్‌సింఘేను ప్రశ్నిస్తున్నారు. సెప్టెంబర్ 2023లో ఆయన లండన్ పర్యటనకు వెళ్లారు. ఆ అంశానికి సంబంధించిన కేసులో విక్రమసింఘేను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్రిటీష్ యూనివర్సిటీలో విక్రమసింఘే భార్యను సత్కరించే కార్యక్రమం కోసం ఆయన వెళ్లారు. విక్రమసింఘేను కొలంబో ఫోర్ట్ మెజిస్ట్రేట్ ముందు హాజరువరుస్తున్నట్లు అధికారి తెలిపారు. వ్యక్తిగత కారణాల కోసం ప్రభుత్వ నిధులను వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఆ అధికారి చెప్పారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## - నాబార్డు తెలంగాణ సీజీఎం ఉదయ్ భాస్కర్

కట్టంగూర్, ఆగస్టు 22 : మహిళలు అన్ని రంగాల్లో రాణించి



ఆర్థికంగా ఎదగాలని నాబార్డు తెలంగాణ సీజీఎం బి.ఉదయభాస్కర్ అన్నారు. కట్టంగూర్ మండలంలోని అయి టిపాముల గ్రామంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్, ఆఫ్- గ్రిడ్ సోలార్ సిస్టంను శుక్రవారం ఆయన ప్రారంభించి కార్యకలాపాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్‌పీఓ రైతులకు అన్ని రకాల సౌకర్యాలను అందిస్తూ, వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతున్నట్లు చెప్పారు. త్వరలో ప్రారంభించబోయే కృషి వికాస్ స్కిల్ అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిరుద్యోగ యువతకు మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు నల్లగొండ డీడీఎం వినయ్ కుమార్, సూర్యాపేట డీడీఎం రవీంద్ర నాయక్, ఎఫ్‌పీఓ చైర్మన్ సైదమ్మ, సలహాదారులు నంద్యాల నర్సింహారెడ్డి, ఐఆర్డీఎస్ అధ్యక్షుడు రమేశ్, సీఈఓ రమేశ్, స్వచ్ఛ శక్తి సుధాకర్, కోనం ఫౌండేషన్ షభ్యుడు నరేశ్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.


# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు




కరీంనగర్, ఆగష్టు 22: (నేటినిజం ప్రతినిధి) సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విద్యార్థులకు విస్తృతంగా అవగాహన ఉండాలని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహకాలను అందించాలని, తద్వారా వారు విజయాలను తప్పనిసరిగా సాధిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన కల్పించాలని, వాటిలోని విషయాలను సమగ్రంగా తెలియపరిచినట్లైతే ఆసక్తి ప్రదర్శిస్తారని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు విద్యతోపాటు పలు సంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు వాటిలో పాల్గొనుటకై అనేక రకాలుగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీలో లో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి నాట్య సింధూరం కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు పాఠశాలకు చెందినటువంటి శాన్విక సాయి, ఐదవ తరగతి, నాట్య భారతి జాతీయ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. అవార్డుతో పాటు విద్యార్థినికి పతకం, సర్టిఫికేట,మరియు ట్రోఫీని అందజేయడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగినదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెలక్షన్ కమిటీలోకి కొత్త సభ్యులు.. దరఖాస్తులు ఆహ్వానించిన బీసీసీఐ..!

ముంబాయ్ ఆగస్టు 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత క్రికెట్ నియంత్రణ మండలి శుక్రవారం మెన్స్, వుమెన్స్ జాతీయ సెలక్షన్ కమిటీల్లోని ఖాళీగా ఉన్న సభ్యుల పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించింది. సీనియర్ పురుషుల సెలక్షన్ కమిటీలో ఇద్దరు సభ్యులు, మహిళల సెలక్షన్ కమిటీలో నాలుగు పదవులను భర్తీ చేయనున్నది. ఆసక్తి ఉన్న వారు సెప్టెంబర్ 10వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలని బీసీసీఐ కోరింది. గతంలో ఉన్న అర్హత ప్రమాణాలు ఉంటాయని బీసీసీఐ స్పష్టం చేసింది. కనీసం ఏడు టెస్టు మ్యాచ్‌లు.. లేకపోతే 30 ఫస్ట్‌క్లాస్ మ్యాచులు ఆడిన అనుభవం ఉండాలని పేర్కొంది. ప్రత్యామ్నాయంగా కనీసం పది వన్డే ఇంటర్నేషనల్స్, లేకపోతే 20 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఎంపికైన సెలక్టర్ల ఒప్పందం ప్రతి సంవత్సరం పునరుద్ధరించనున్నట్లు పేర్కొంది.




Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.** RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.